క్లుప్తంగా

గ్రేటర్ సిటీ అప్‌గ్రేడ్‌కు మద్దతివ్వాలని వినతి



సీపీఎం కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న రమణరాజు

పెద్దాపురం: కాకినాడ జిల్లా కేంద్రాన్ని గ్రేటర్ సిటీ చేసేందుకు ప్రభుత్వానికి లేఖ రాయాలని సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావును కాకినాడ పౌర సంక్షేమ సంఘం కోరింది. పెద్దాపురంలో ఆదివారం శ్రీనివాసరావును కలిసిన పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు, పి.సతీష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ 14 ఏళ్లుగా కాకినాడ విలీన గ్రామాలకు ఎన్నికలు లేక రూ.140 కోట్లు నిధులు వెనక్కి పోయాయన్నారు. జిల్లా కేంద్రానికి గత రెండేళ్లుగా ఎన్నికలు లేక 20 కోట్ల ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. కాకినాడ గ్రేటర్ సిటీగా అప్‌గ్రేడ్‌కు ప్రభుత్వం చర్యలు తీసుకునేలా సీపీఎం తరుపున మద్దతు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

పేదలకు చీరల పంపిణీ

ఘనంగా శారదా మాత జయంతి



మహిళలకు చీరలు అందజేస్తున్న శారదా రామకృష్ణ సేవా సమితి సభ్యులు

సామర్లకోట: మండల శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం శారదా మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుప్రభాతసేవ, అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, మహిళలతో లలితా సహస్ర పారాయణ నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి విజంమూరి విశ్వనాథ్, ఉపాధ్యక్షుడు నువ్వుల వెంకట్రాజు, సభ్యులు నువ్వుల బాబ్జీ, సూర్యచంద్రరావు, తాడాల దొరబాబు, తోటకూర శ్రీనివాసు, తేలుగుంట్ల నరసింహరావు, మండల ఎరువుల డీలర్ల సంఘ అధ్యక్షుడు మండవిల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447

ప్రభుత్వాస్పత్రి

సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

గడ్డికి నిప్పు.. భూమికి ముప్పు..

- యంత్రాలతో వరి కోతలు
- పశువుల మేతకు పనికిరాని వరి గడ్డి
- పొలాల్లో నిప్పంటిస్తున్న రైతులు
- భూసారం కోల్పోయే ప్రమాదం
- మండలం జోరుగా దాళ్వా సాగు
- వెదజల్లు పద్ధతికే ప్రాధాన్యం



వీకే రాయపురంలోని పొలంలో గడ్డికి నిప్పు పెడుతున్న రైతు



ఉండూరులో దమ్ము చేసుకుంటున్న రైతు

సామర్లకోట: సార్వా వరి కోతలు పూర్తి కావడంతో రైతులు దాళ్వా పంటలపై దృష్టి సారిస్తున్నారు. మండల పరిధిలో స్వారా సీజన్‌లో 22,500 ఎకరాల్లో వరి సాగు చేయగా ప్రస్తుత సీజన్‌లో కూడా 22,500 ఎకరాల్లో సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే మండల పరిధిలో 90 శాతం వరకూ వరి కోతలు యంత్రాలతో పూర్తి చేశారు. యంత్రాలతో కోతలు జరగడం వల్ల గడ్డి నలిగిపోవడంతో పశువులకు ఉపయోగపడకపోవడంతో దానిని పొలాల్లోనే వదిలి వేస్తున్నారు. గత సార్వా సీజన్‌లో వరి నాట్లు ఆలస్యం కావడంతో ప్రస్తుతం కోతలు పూర్తి చేసుకున్న వెంటనే నాట్లు వేసుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా యంత్రాలతో కోతలు పూర్తి చేసుకున్న పోలాల్లో ఉన్న గడ్డికి నిప్పు పెడుతున్నారు. ఈ విధంగా గడ్డికి నిప్పు పెట్టడం ద్వారా భూమి సారం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే పొలంలో ఉన్న గడ్డిని తీయడానికి సమయం పట్టడమే కాకుండా కూలీల ఖర్చు పెరుగుతుందని అనేక మంది రైతులు నిప్పు పెడుతున్నారు. యంత్రాలతో కోతలు పూర్తి అయిన తరువాత గడ్డిని మడులలో పూర్తిగా జల్లు కొని పంట భూములను నీటితో నింపి దమ్ములు చేసుకోవడం ద్వారా భూసారం పెరుగుతుందనే వాదనలు ఉన్నాయి. ఇదే పరిస్థితి కొనసాగిస్తే ఎరువులను భూమి తీసుకొనే స్థితిని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరికలు ఉన్నాయి.

మండలంలో జోరుగా దమ్ములు

మండల పరిధిలోని 18 గ్రామాల్లోను, పట్టణ పరిధిలోను దాళ్వాకు సంబంధించి దమ్ములు జోరుగా సాగుతున్నాయి. గోదావరి కాలువ పరిధిలో ఎత్తి పోతల పథకాలు ఉన్న ఆయకట్టు పరిధిలో ముందుగా సాగుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగా పీబీ దేవం, జి.మేడపాడు, వేట్లపాలెం గ్రామాల్లో ఇప్పటికే దమ్ములు పూర్తి చేసుకొని వరినాట్లు వేసేందుకు తయారయ్యారు. గోదావరి కాలువపై ఆధారపడి 80 శాతం, ఏలేరు కాలువపై 15 శాతం, బోర్ల కింద ఐదు శాతం వరి సాగు జరుగుతుంది.

వెదజల్లు పద్ధతికే ప్రాధాన్యం

ప్రస్తుత దాళ్వా సాగులో వెదజల్లు పద్ధతికే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. దమ్ములు పూర్తి చేసుకున్న తరువాత శుద్ధి చేసుకున్న విత్తనాలను బుట్టలతో తీసుకొని పొలంలో వెదజల్లు తారు. దాంతో వరి నాట్ల ఖర్చు ఎకరానికి రూ. ఆరు వేల వరకు తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. నారు మడి వేసి నాట్లు వేసుకుంటే ఆకు తీతకు, ఆకును కట్లు కట్టి నాట్లు వేయడానికి 10 మంది కూలీలకు ఒక్కొక్కరికి రూ.800 చొప్పున ఎకరానికి రూ.8వేల వరకు ఖర్చు అవుతుంది. వెదజల్లు పద్ధతిలో ఇద్దరు కూలీలను పెడితే రోజుకు ఎకరంలో వెదజల్లు పూర్తి చేస్తారు. అయితే కోతల సమయంలో వెదజల్లిన పంట వీదురు గాలులు వేస్తే పంట పడిపోయే ప్రమాదం ఉందని రైతులు చెప్పుతున్నారు.

పెట్టుబడి సాయం లేదే..



గత వైఎస్సార్ ప్రభుత్వంలో పంట సాగు చేసుకోవడానికి పెట్టుబడి కోసం బెంగ ఉండేది కాదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం ఊసే ఎత్తడంలేదు. ఎన్నికల్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఎకరానికి రూ.20వేలు ఇస్తామని నమ్మించారు. తీరా చూస్తే పట్టించుకోవడంలేదు. గడ్డి తీసే యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో సార్వా తరువాత దాళ్వా సాగుకు గడ్డికి నిప్పు పెడుతున్నాం. రైతులకు సబ్సిడీపై గడ్డిని కట్టు కట్టే యంత్రాలను ఇవ్వాలి.

– తలారి దొరబాబు, రైతు, వీకే రాయపురం

భూసారానికి పెను ప్రమాదం



యంత్రాల ద్వారా వరి కోతలు పూర్తయిన తరువాత పొలంలో ఉన్న గడ్డికి అనేక మంది నిప్పు పెడుతున్నారు. దీని కారణంగా భూమి సారం కోల్పోతుంది. వరుసగా మూడేళ్లు ఇదే పరిస్థితి కొనసాగితే భూమి సాగుకు పనికిరాదు. దీనిపై ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఏడీబీ రోడ్డులో ఉన్న బైయోడిజిట్ ప్లాంటు యజమానికి ఫోన్ చేస్తే యంత్రాలతో గడ్డిని కట్టలు కట్టి తీసుకొనిపోతారు. ఎకరానికి రూ.50 చెల్లిస్తారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. దమ్ములు ఆలస్యం అవుతుందని నిప్పు పెడుతున్నారు. ప్రస్తుత దాళ్వా సీజన్‌లో 90 శాతం వరకు వెదజల్లు పద్ధతిలోనే సాగు చేస్తున్నారు.

– ఐ.సత్య, మండల వ్యవసాయాధికారి, సామర్లకోట

శ్రీకాంత్‌కు ఆత్మీయ సత్కారం



శ్రీకాంత్‌ను సత్కరించిన అయోధ్యరామపురం ప్రముఖులు

సామర్లకోట: జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం సాయంత్రం ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. శ్రీకాంత్ నివాసం ఉంటున్న అయోధ్యరామపురం ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కారం కార్యక్రమానికి ప్రముఖ సిద్ధాంతి చీమలకొండ ప్రసాద్ అధ్యక్షత వహించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అభిమానులు, స్థానికుల సత్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు పెనుబోతుల సత్యనారాయణ, బిక్కిన సాయి, పి. ప్రకాష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమారస్వామి, బెట్టింగ్ గ్యాంగ్ దర్శకుడు సత్య సలాది, నిర్మాతలు పిట్టా మణిరాజు, సలాది శ్రీనివాసు బాబులతో అయోధ్యరామపురం ప్రజలు, విశ్రాంత ఉపాధ్యాయులు మహిళలు పాల్గొని శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బలుసు వాసు, గొర్రెల విజయలక్ష్మి కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి, శెట్టిబత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్

సామర్లకోట: మండల పరిధిలోని ప్రజల నుంచి వారి వారి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించడానికి గ్రీవెన్సు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ కె హిమామహేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 18 గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలు ఉంటే మండల పరిషత్ గ్రీవెన్సులో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా వేట్లపాలెం

- నాలుగు నెలల్లో రీ సర్వే పూర్తి
- తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, చిత్రంలో ఎంపీపీ సత్తిబాబు

సామర్లకోట: రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా వేట్లపాలెం గ్రామాన్ని ఎంపిక చేసినట్టు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో తిరిగి రీ సర్వే ప్రారంభం సందర్భంగా ఆదివారం వేట్లపాలెం పంచాయతీ కార్యాలయంలో రీ సర్వేపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, సర్వే ప్రక్రియను భూమి పూజ చేసి లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ రీసర్వే ప్రక్రియ తిరిగి ప్రారంభించాలని నిర్ణయించిదన్నారు. మండల పరిధిలో వేట్లపాలెం, సామర్లకోట, భీమవరం, జగ్గమ్మగారి పేటలలో రీ సర్వే జరగలేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వేట్లపాలెంను పైలట్ ప్రాజెక్టుగా సర్వే చేస్తుందన్నారు. సోమవారం నుంచి ప్రారంభం అయ్యే సర్వేకు గ్రామ సర్వేయర్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇచ్చామన్నారు. వేట్లపాలెం గ్రామంలో మొత్తం గుడికట్టు విస్తీర్ణం 4,873.30 ఎకరాలు సర్వే చేయడానికి 24 టీములను 48 మంది సర్వేయర్లతో ఏర్పాటు చేశామన్నారు. రైతులు అందుబాటులో ఉండి రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని 16 మంది సర్వేయర్లతో పాటు పెదపూడి, కాకినాడ రూరల్, కొత్తపల్లి, తొండంగి మండలాల నుంచి సర్వేయర్లు డిప్యూటేషన్‌పై వస్తున్నారని చెప్పారు. రీ సర్వే సందర్భంగా రైతులకు భూ సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్‌గా నేను ప్రతి వారం క్వాలిటీ చెక్ చేసి సమీక్షిస్తామని చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా గ్రామంలో సర్వే పూర్తి చేయడానికి నాలుగు నెలల సమయం ఇస్తున్నట్టు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పి.సీతా రామాంజనేయులు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వీర బాల దివస్‌ను జయప్రదం చేయాలి



వీరబాలుర కరపత్రాలను ఆవిష్కరించిన బీజేపీ నాయకులు

సామర్లకోట: ఈనెల 26న నిర్వహించనున్న 'వీర బాల్ దివాస్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెదిరెడ్ల రవికిరణ్ అన్నారు. వీర విద్యార్థుల ధైర్య సాహసాలకు, త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఈ మేరకు కరపత్రాలను ఆవిష్కరించారు. సిక్కుల గురువు గురుగోవింద్ సింగ్ కుమారులైన ఫతే సింగ్(5 సంవత్సరాలు), జోరావర్ సింగ్(ఏడు సంవత్సరాలు)లు దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన వీరపుత్రులని పేర్కొన్నారు. ఔరంగజేబు దురాఘతాలకు వీరు ప్రాణాలు అర్పించారని అటువంటి బాల వీరులను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకుడు గోరకపూడి చిన్నయ్యదొర అధ్యక్షత వహించగా పార్టీ నాయకులు కాటంరెడ్డి ఏడుకొండలు, యేలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై గరంగరం



గొల్లప్రోలు మండల సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

- అధికారులను నిలదీసిన సభ్యులు
- వాడీవేడిగా గొల్లప్రోలు మండల సమావేశం

కొత్తపల్లి: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు.

గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన హరిప్రియ ఇటీవల మృతి చెందారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమస్యలపై చర్చించారు. దుర్గాడ ఎంపీటీసీ ఆకుల వెంకటరాజు మాట్లాడుతూ ఆర్‌బీకేల ద్వారా రైతులకు ఎరువులను అదించడం లేదన్నారు. ఆర్‌బీకేల ఉద్దేశం రైతులకు ఎరువులను అందించటమే కదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యాపారులు ఒక బస్తాకు రూ.50 నుంచి రూ.60 వరకూ ఆదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్‌బీకేల్లో ఎరువులను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ ఏపీఓ కొండలరావు మాట్లాడుతుండగా గోకులం షెడ్లుకు లబ్ధిదారుల ఎంపికపై వాగ్వాదం జరిగింది. గోకులం షెడ్లకు అనర్హులను ఎంపిక చేస్తున్నారని, బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, నిజమైన రైతులను గుర్తించటం లేదని, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని జెడ్పీటీసీ ఉలవకాల నాగలోవరాజు, కొడవలి సర్పంచ్ బుర్ర రామచంద్ర తదితరులు ఏపీఓను నిలదీశారు. పలువురు సభ్యులు గ్రామాల్లో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బత్తిన మంగ, ఎంపీడీవో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కనక మహాలక్ష్మీ రథోత్సవం

- ఆకట్టుకున్న దేవతామూర్తుల శక్తి వేషధారణలు



సామర్లకోటలోని కనక మహాలక్ష్మీ అమ్మవారు



అమ్మవారి రథోత్సవం

సామర్లకోట: స్థానిక బళ్లమార్కెట్‌లో వేంచేసి ఉన్న కనక మహాలక్ష్మీ అమ్మవారి రథోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో సాగింది. గత నెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. నీలిమా రెస్టారెంట్ అధినేత అమలకంటి శ్రీనివాసరావు అమ్మ వారికి నైవేద్యంగా లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ పండితులు సన్నిధిరాజు సూర్య భాస్కరరావు, అంజిబాబు వెంకన్నల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించి రథోత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి పెద్దవీధి, గాంధీచౌక్, స్టేషన్ సెంటర్, దేవిచౌక్, నీలమ్మ చెరువు, యార్లగడ్డ వారి వీధి, గొల్లగూడెం మీదుగా పట్టణ పురవీధుల గుండా రథోత్సవ ఊరేగింపు సాగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవంలో గరగల నృత్యాలు, కేరళ నృత్యాలు, మ్యూజికల్ బ్యాండ్‌లను ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈనెల 26న సాయంత్రం అమ్మవారికి లక్ష పుష్పాలతో పూజలు అనంతరం మహిళలతో అఖండ దీపారాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. లక్ష పుష్ప పూజకు దాక మర్రి శంకర్రావు దంపతులు పుష్పాలను ఏర్పాటు చేయనున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు యెంద్రు గోవిందు, అధ్యక్షుడు గ్రంధి వాసు, ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీనివాసు, కార్యదర్శి కోసూరి త్రిమూర్తులు, సహాయ కార్యదర్శి ఆవాల సత్తిబాబు, కోశాధికారి పల్లా గోపీకృష్ణలు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమిటీ సభ్యులు కారుకొండ వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి సూర్యనారాయణ, బొండా సత్యనారాయణ, ఆట్ల సత్తిబాబు, కంచర్ల తాతాజీ, గ్రంధి రామారావు, సుబ్రహ్మణ్యం, ప్రకాష్, కుప్పాల శేఖర్ భక్తులకు సేవలందించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

కొత్తపల్లి: ధనుర్మాసం సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలో వేంచేసిన వాసవి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. మహిళలు లలితా, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



రథోత్సవంలో జ్యోతి సరస్వతి కేరళ డ్రమ్ నృత్యం



గరగల నృత్యం

జేవీవీ జిల్లా స్థాయి పోటీలో చాందినికి ప్రథమ బహుమతి



జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని అందుకుంటున్న చాందిని

సామర్లకోట: జన విజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన జాతీయ గణిత పోటీల్లో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన వి.చాందిని ప్రథమ బహుమతి సాధించింది. ఈ మేరకు వివరాలను పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆదివారం సాయంత్రం తెలిపారు. మోనో యాక్షన్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా పాఠశాలకు చెందిన టి.హారిణి క్విజ్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన్నట్టు చెప్పారు. విజేతలకు జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేఎంఎంఆర్ ప్రసాద్, వి.రామారావు బహుమతులు అందజేశారన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జేవీవీ ఆధ్వర్యంలో పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీల్లో బహుమతులు సాధించడానికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సాయిరామకృష్ణ అభినందించారు.

పీవీ రావుకు ఘన నివాళులు



పిఠాపురంలో పీవీ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



పీవీ రావు వర్ధంతిలో ఐక్యత చాటుతున్న మాల మహానాడు నేతలు

కొత్తపల్లి: మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పీవీ రావు వర్ధంతిని ఆదివారం పిఠాపురంలో నిర్వహించారు. అఖిల భారత మాలసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పీవీరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీరావు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బత్తిన శామ్యూల్ మాట్లాడుతూ దళితులను విభజించి శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరంగా ఉంచాలనే అగ్రవర్ణ రాజకీయ పార్టీల కుట్రను పీవీరావు ముందుగా గ్రహించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులను చైతన్యపరచి, దళితుల ఐక్యత కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడు పీవీరావు అని కొనియాడారు. కార్యక్రమంలో ఖండవల్లి లోవరాజు, కొంగు నూకరాజు, ఉలవల భూషణం, రొక్కల సూరిబాబు, ఇజ్జిన చలపతిరావు, బత్తిన అబ్బాయి, బత్తుల రాంజీకుమార్, వేళంగి వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధారా వెంకట్రావు అద్వర్యంలో పీవీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గుబ్బల రాజు, ముంజువరపు కృపానందం, దాట్ల సూరిబాబు, బోయ నాగేశ్వరరావు, నేపాల వరలక్ష్మి, గుల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలు ప్రారంభం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): విక్టర్ షాటకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీలో 3వ ఇన్విటేషనల్ జాతీయ స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను విక్టర్ షాటాఖాన్ కరాటే వ్యవస్థాపక చైర్మన్ ఆర్.మల్లికార్జునగౌడ్, పోటీల నిర్వాహకులు డి.శంకర్రావు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న సీనియర్ కరాటే మాస్టర్లను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు రవిరాజు, ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి జార్జి,విక్టర్‌షాట్‌కాన్ కరాటే అసోసియేషన్ కార్యదర్శి ఎంపీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు చదలాడలో క్రిస్మస్ వేడుక

పెద్దాపురం: చదలాడ క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో సోమవారం క్రిస్మస్ వేడుక నిర్వహించనున్నట్లు మందిర నిర్వాహకులు నంగిన శామ్యూల్ సుదీప్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏటా నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సాయంత్రం ఆరు గంటల ఆరాధన ప్రారంభమవుతుందని తెలిపారు.క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, సామర్లకోట అభిషేక్ క్రిస్మస్ వర్తమానాన్ని అందిస్తారన్నారు.